రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-ఆలమూరు: అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో 216 నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలైనట్లు హైవే పోలీస్ పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. వారు వివరాలు ప్రకారం జొన్నాడ గ్రామంలో నుండి ఊకలోడుతో వస్తున్న లారీ జాతీయ రహదారిపైకి వేగంగా వచ్చి జొన్నాడ వద్ద గల డివైడర్‌లో నుండి రాజమహేంద్రవరం వైపు తిరుగుతూ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో డ్రైవర్‌తో సహా అతని ప్రక్కన ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. కాగా లారీ జాతీయ రహదారికి అడ్డంగా పడటంతో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా హైవే పెట్రోలింగ్, హైవే పోలీస్ పెట్రోలింగ్ సంయుక్తంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. క్షతగాత్రులను ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ పై తరలించారు. కాగా అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. దీనిపై ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మండపేట: మండపేటలో లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కొనియాడారు. పట్టణంలో ఆదివారం మండపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సత్యశ్రీ రోడ్డులో బోడా సుబ్రహ్మణ్యం లయన్స్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లో నిర్వహించిన వైద్య శిబిరానికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. గర్భిణీ, చర్మ వ్యాధులు, ప్లాస్టిక్ సర్జరీ, ఎముకలు, గుండె సంబంధిత వ్యాధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎస్ విశ్వనాధ గాంధీ, డా అన్నపూర్ణ గాంధీ, డా ఎస్‌కె రఘురామ్, డా ఎస్ షాలిని, డా ఎం సింధులు విచ్చేసి వైద్య సేవలు అందించారని చెప్పారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ శిబిరాన్ని సందర్శించి వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి చెన్నా రాంబాబు, లయన్ ఎల్‌వి నాగేంద్రబాబు, అధికారి శ్రీనివాస్, చిలుకూరి బాపిరాజు, వర్రే సత్యనారాయణ, చెన్నా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

చట్టం, న్యాయంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ఏలేశ్వరం: ప్రతి ఒక్కరూ సమాజం పట్ల న్యాయము చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతిపాడు సివిల్ కోర్టు జడ్జ్ కే భాను పేర్కొన్నారు. మండలంలోని పేరవరం గ్రామంలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు సివిల్ కోర్ట్ జడ్జ్ కె భాను, గ్రామ సర్పంచ్ భేరి వరలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగత శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు న్యాయంపై అవగాహన గ్రామ పరిపాలన విభాగాలపై పలు చట్టాలపై ప్రజలతో అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు అందించే హక్కులను ప్రతి పౌరులు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ప్రాథమిక హక్కులను గుర్తించి ఒక మంచి సమాజాన్ని ఏర్పాటు చేసే విధంగా చైతన్యమవ్వాలని సూచించారు. అనతరం సత్వర న్యాయం లోక్ అదాలత్ లక్ష్యం అని పలు నినాదాలతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో కరపత్రాలు ప్రజలకు అందజేస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, న్యాయవాదులు అవసరాల దేవి, పిల్లి బలరాముడు, ఆకుల హరిబాబు, ఆర్ వెంకటరావు, నాయకులు భేరి అరవింద్ కుమార్, అవసరాల కిషోర్, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

శివ దీక్షా మండపానికి విరాళం

విశాలాంధ్ర-ఆత్రేయపురం: మండల కేంద్రంలో ర్యాలీలోని శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారికి శ్రీ మణికంఠ వెహికల్ ఫైనాన్స్ అధినేత, ర్యాలీ గ్రామస్థులు పువ్వల వర ప్రసాద్ స్వామి ఆలయంలో నిర్మించుచున్న శివ దీక్షా మండపమునకు రూ.2 లక్షల భారీ విరాళం ప్రభుత్వ విప్, కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి చేతుల మీదుగా కార్యనిర్వహణాధికారి కృష్ణ చైతన్యకు అందజేశారు. దాత పువ్వుల ప్రసాద్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-తాళ్ళపూడి: బయ్యవరంతాడిపూడి ప్రాంతాల్లో చేపట్టిన పంట కోత ప్రయోగాలలో ధాన్యం 32 బస్తాల దిగుబడి వచ్చినట్లు గుర్తించామని మండల ఏఎస్ఓ తెలిపారు. సర్వే నెంబర్లు 153/6, 79/6 లలో యం.టి.యు 1064 సంపత్ స్వర్ణ రకాల విత్తనాలు వేసిన కుడిదాల నారాయణ రావు,కుడిదాలచిన్నబ్బాయి పొలాల్లో ధాన్యపు పంట కోత ప్రయోగాలలో 32 బస్తాలు దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ అధికారి కుమారి రుచిత, సహాయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు..అధిక వర్షాలు,తెగుళ్లు వలన దిగుబడి తగ్గినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఈశ్వర్,సాయి భార్గవ్ రైతులు పిల్లి మురళి,చెన్నా సూర్య నారాయణ ప్రయోగాల నమోదుకు స్పాన్సర్ హెచ్.డి.ఎఫ్. సి ప్రతినిధి పోసి హాజరయ్యారు.

పాపికొండల పర్యాటకానికి రెండు బోట్లు

విశాలాంధ్ర-దేవీపట్నం: సుమారు మూడు నెలల విరామం తర్వాత పాపికొండల పర్యాటకానికి ఆదివారం ఉదయం రెండు బోట్లు, 106మంది పర్యాటకులతో బోటు పాయింట్ గండి పోచమ్మ గుడి వద్ద పేరంటాలపల్లికి బయలుదేరి వెళ్లాయి. ప్రైవేటు బోటులైన గోదావరి గ్రాండ్, భగీరథల్లో సుమారు 106 మందితో జల వనరుల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీసు అధికారులు అన్ని అనుమతులను పరిశీలించి పంపినట్టు తెలిసింది. పాపికొండల పర్యాటకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. మూడు నెలలు తర్వాత పర్యాటకులు పాపికొండలకు వెళ్లడంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారి పక్కా భద్రతా ఏర్పాట్లు చేశారు. రంపచోడవరం సీఐ, దేవీపట్నం ఎస్ఐ కేవీ నాగార్జున, డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బొది రెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జనసేన పార్టీ సమావేశం స్థానిక అంబేత్కర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేశారు, ఈ కార్యక్రమానికి వచ్చిన అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డా వంపూరు గంగులయ్య, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ కాకి స్వామి,మాట్లాడుతూ జనసేన ఎంతో నిజాయితీగల పార్టీ అని అందుకే యువత పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నా రన్నారు,జనసేన పార్టీకి ప్రజాదరణ పెరుగుతుండడంతో ఇతర పార్టీలు జనసేన పై బురదజల్లుతున్నాయన్నారు, తదుపరి రాజవొమ్మంగి మండలానికి చెందిన168 మంది జనసైనికులకు క్రియాశీలక కిట్లను అందజేశారు,క్రియాశీలక సభ్యులు చేయవలసిన విధి విధానాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల, దేవిపట్నం మండల ఇంచార్జ్ లు పాపోలు శ్రీనివాస్, కొంచెం సిద్దు, చారపు వెంకటరాయుడు, నాయకులు కుప్పాల జయరాం, సాయి, లీగల్ సెల్ సభ్యులు రాగాల సురేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు రోడ్డెక్కిన రైతన్న

-పార్టీలకతీతంగా రైతులు ధర్నా రాస్తారోకో
-మద్దతు పలికిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి
-పది కిలోమీటర్లు స్తంభించిన ట్రాఫిక్
-పోలీసుల హామీతో రాస్తారోకో విరమించిన రైతులు

విశాలాంధ్ర-గండేపల్లి : ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేసే నాథుడే లేక...ప్రభుత్వం పట్టించుకోక..ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకోలేక...తమ సమస్యలను పరిష్కరించాలంటూ కాకినాడ జిల్లా గండేపల్లి మండలానికి చెందిన రైతులు జెడ్. రాగంపేట వద్ద జాతీయ రహదారిపై బైఠాయించారు. తాము పండించిన పంటలను తక్షణం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులు తరలివచ్చి తమకు హామీ ఇచ్చేంతవరకు రోడ్డు పైనుండి లేచేదే లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతులకు అన్ని విధాల భరోసా కేంద్రాల ద్వారా భరోసా ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినా ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప ఎక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. జాతీయ రహదారిపై ధాన్యం బస్తాలను పెట్టి రోడ్డుపై బైఠాయించి సుమారు గంటకు పైగా రైతులు కూర్చుని ఉండటంతో ఇరువైపులా పది కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించింది. ఇదే సమయంలో రాజమండ్రి నుండి అయ్యన్నపాత్రుడుకు సంఘీభావం తెలిపేందుకు అటుగా వెళుతున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రైతులకు సంఘీభావం తెలుపుతూ తక్షణమే ప్రభుత్వం రైతుల పండించిన పంటలను కొనుగోలు చేయడంతో పాటు పామాయిల్, ధాన్యంలకు సరైన మద్దతు ధర కల్పించి పది రోజుల్లోనే సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. బుచ్చయ్య చౌదరి మద్దతుతో రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని నినాదాలు చేశారు. ఇదే సమయంలో అక్కడకు పోలీసులు రావడంతో కొంతసేపు రైతులకు బుచ్చయ్య చౌదరికి మధ్య వాగ్వాదం జరిగింది.తమ సమస్యలను ఎవరుపరిష్కరిస్తారని జిల్లా అధికారులు వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అధికారులకు సమస్యను తెలియపరుస్తామంటూ పోలీసులు హామీ ఇవ్వడంతో బుచ్చయ్య చౌదరితోపాటు రైతులు రాస్తారోకోను విరమించారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

అంగన్‌వాడీ కేంద్రానికి భూమి పూజ

విశాలాంధ్ర-తాళ్లపూడి: ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు కావాల్సిన మౌలిక వసతులు సౌకర్యాలు సమకూర్స్తోందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు . వేగేశ్వరపురం గ్రామం లో ఐదవ నెంబర్ అంగన్వాడి కేంద్రం శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి వనిత ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాడు నేడు పనుల డి.ఈ జయకర్ మాట్లాడుతూ తాళ్లపూడి మండలానికి 22 అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణాలు మంజూరయ్యాయని, ఒక్కొక్క భవనానికి 16 లక్షల రూపాయలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి వనితకు గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి రామారావు అధ్యక్షతన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మదన్ ఏం సి చైర్మన్ వల్లభ శెట్టి శ్రీను, కాకర్ల వెంకటేశ్వరరావు నాయకులు, బ్రహ్మానందం, సుల పోశయ్య ఐసిడిఎస్ సిడిపిఓ ప్రమోద్ కుమారి, సూపర్వైజర్ భాగ్య కుమారి ,తాసిల్దార్ రాధిక, సూపరిండెంట్ రామారావు పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాస్ అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష మెజారిటీతో గెలిపిస్తాం

విశాలాంధ్ర-గండేపల్లి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట యోధుడు రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర శ్రీదేవి అన్నారు. ఆదివారం జడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆత్మీయ కలయిక సమావేశం సూర్యచంద్ర అధ్యక్షతన జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఒక్కసారి ఆలోచించి పవన్ కళ్యాణ్‌కు సీఎం పట్టం కట్టాలని ఆయన కోరారు. రామకుర్తి నరసింహ, వెంకన్న బాబు, పులిసి ఐరాజు, బొద్దిరెడ్డి శ్రీనివాస్, గోకాడ రాజు, దొడ్డ శ్రీను, లంకపల్లి భవాని, గవర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

భారత వికాస్ పరిషత్ అధ్వర్యంలో బృందగాన పోటీలు

విశాలాంధ్ర-తుని: భారత వికాస్ పరిషత్ విశాఖపట్నం ప్రాంత్ అధ్వర్యంలో తుని శాఖ నందు ఆదివారం బృందగాన పోటీలు ఘణంగా జరిగాయి. బాలాజీ రోడ్డు శుభం ఫంక్షన్ హాలులో జరిగిన జాతీయ స్థాయి బృందగాన పోటీల వేడుకల్లో విద్యార్థులు బృందంగా ఏర్పడి బృందగానంతో దేశభక్తి గీతాలు వినసొంపుగా విభిన్న రాగాలలో ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ పోటీలను బీజేపీ ప్రతినిధులు ఎంవి సూర్యనారాయణ రాజు, శ్రీవిద్యా విద్యా సంస్థలు అధినేత దాడిశెట్టి విష్ణుచక్రం పి గోపాలరావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత వికాస్ పరిషత్ జాతీయ స్థాయి సేవా ప్రతినిధి డి హెచ్ పి శాస్త్రి ప్రసంగిస్తూ ప్రతీ విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని, చదువుల్లో బాగా రాణించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రామ్ కన్వీనర్ ఎంఎస్ఎల్ శైలజ, బివిపి రాష్ట్ర సంస్కార్ ఎంవి రాజశేఖర్, బివిపి రాష్ట్రశాఖ పిఆర్వో వివిఎస్ఆర్ ఆంజనేయ ప్రసాద్, తుని శాఖ కార్యవర్గ సభ్యులు చదరం శివాజీ, వేణు గోపాలస్వామి, ఆశిన సత్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు, కుసుమంచి సత్యనారా యణ, కె సత్యనారా యణ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

దొంగలు బాబోయ్ దొంగలు

విశాలాంధ్ర దేవీపట్నం: గోకవరం శివారు కృష్ణునిపాలెం పంచాయితీ రాజుపాలెం వద్ద ఉన్న పునరావాస కాలనీ లో రాత్రి అయితే చాలు కాలనీలో ఏదో మూల దొంగలు దొంగతనాలకు పాల్పడుతూ ప్రజానికానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. తాళాలు వేసి ఇళ్లేనే టార్గెట్‌గా యథేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రి పనిమీద వెళ్ళి రాత్రి ఉండి మరుసటి రోజు ఉదయం వచ్చే సరికి ఇంటికి ఉన్న తాళం కప్పను రెండుగా కోసి ఉండటం చూసి ఆ ఇంటి వాళ్ళు లబోదిబోమన్నారు చిరు వ్యాపారులు ఇంట్లో దాచిన డబ్బులు కూడా దొంగలు దోచుకున్నట్టు బాధిత కుటుంబీకులు చెబుతున్నారు నిన్న మొన్నటి నుంచి కాదు గత కొంతకాలంగా ఇటువంటి దొంగతనాలకు దొంగలు పాల్పడుతున్న ఎవ్వరూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజలు నుంచి వస్తున్నాయి రాత్రుళ్ళు పోలీసులు రెక్కీ నిర్వహించి దొంగలు భారీ నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాసేవకే సీఎం జగన్ అంకితం

విశాలాంధ్ర-దేవరపల్లి: ముఖ్యమంత్రి జగన్ నిరంతరం ప్రజాసేవకే అంకితం అయ్యారని గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకటరావు అన్నారు. ప్రజాసంకల్పయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి జగన్ 100 శాతం నెరవేర్చారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 31 లక్షల గృహాలు నిర్మిస్తున్నారన్నారు. ఈ మూడున్నర సంవత్సరాలలో రూ.1 లక్ష 65 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు జరుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జి జనార్ధన రావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పిటిసి పొట్టి స్వర్ణలత, సర్పంచి కడిమి వీర కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, గుత్తికొండ అచ్యుతరావు, పార్టీ నేతలు నరహరిశెట్టి రాజేంద్ర బాబు, గడ రాంబాబు, జానకిరామ్, బొంత భరత్ బాబు,కడిమి రాజు సాది సుబ్బారావు, సత్తి జగదీశ్వర రెడ్డి, మేడిపోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మగ్గం వర్క్ వస్తు ప్రదర్శన

విశాలాంధ్ర-రాజానగరం: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు, ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు ఇటువంటి వస్తు ప్రదర్శనశాలలు చక్కటి వేదికలుగా నిలుస్తాయని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని దివాన్ చెరువు బీజాటౌన్ షిప్ సమీపంలో సుంకర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఏర్పాటు చేసిన మగ్గం బ్లౌజ్ వస్తు ప్రదర్శనశాల అందర్నీ ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా రాజానగరం, కోరుకొండ, సీతానగరం, గోకవరం, ఆలమురు మండలాల నుండి మహిళలు వస్తు ప్రదర్శనశాలలో పాల్గున్నారు. అలాగే వారి నైపుణ్యంతో స్వయంగా కుట్టిన బ్లౌజ్, ఛాయా చిత్రాలను వస్తు ప్రదర్శనశాలలో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా శిక్షణ పొందిన మహిళలు స్వయంగా అర్ధక వనరులు ఏర్పాటు చేసుకునేందుకు వస్తు ప్రదర్శనశాల ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సమీప గ్రామాల నుండి మహిళలు, ఫౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వారికి నచ్చిన వస్తువులు కొనుగులు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, సుంకర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయుల కలయుకకు ప్రతిరూపం వనసమారాధన

విశాలాంధ్ర-రాజానగరం: భక్తిశ్రద్ధలతో పాటు ఆత్మీయుల కలయుకకు ప్రతిరూపం వన సమారాధన అని రాజమహేంద్రవరం వైసీపీ నాయకులు శీఘ్రకొల్లపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని జీవీఆర్ గార్డెన్స్ నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వన సమారాధనలో ఉల్లాసంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ఐక్యతకు మారుపేరుగా నిలవాలని ఆకాంక్షించారు. దీనిలో భాగంగా ఉసిరి చెట్టుకు పూజ, శ్రీరామసాహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులతో ఆనందంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గ్రంధి నానబ్బులు, ఉపాధ్యక్షులు సముద్రాల రాంబాబు, గౌరవ అధ్యక్షులు కంకటల సత్తిపండు, కెఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కుల సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనబోజనాలతో సందడి వాతావరణం నెలకొంది.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కొత్తపేట: వచ్చే ఎన్నికల నాటికి అమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి చేయాలని రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల్ మాధవన్ సూచిం చారు. కొత్తపేట నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు పినిపే రంగారావు ఇంటి వద్ద ఆదివారం జరిగిన సమావేశానికి రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల్ మాధవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికల నాటికి అన్ని నియోజకవర్గాల కన్వీనర్ల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ సిర్రా రమేష్ కుమార్. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా కో కన్వీనర్ నల్లి శ్రీనివాస్, పి గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ నీటి పూడి రాజా దయానంద్ (కన్నబాబు), జిల్లా కార్యదర్శి కాగిత శ్రీనివాస్, అమలాపురం నియోజకవర్గం కన్వీనర్ వెయ్యాల పవన్ సూర్య, కాకినాడ కోఆర్డినేటర్ ఎస్‌విఎస్ రామారావు, నియోజకవర్గ కన్వీనర్ మెర్ల శాస్త్రులు కొత్తపేట మండల కన్వీనర్ గూడపాటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తల సంబరాలు

విశాలాంధ్ర-తుని: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆదివారం నాటికి 5 సంవత్సరాలు పూర్తి కావడంతో ఊరూ వాడా వైసీపి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. రోడ్లు భవనాల శాఖమంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గం అంతా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహాలకు వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కటింగ్‌లు చేశారు. మండలంలో మంత్రి రాజా స్వగ్రామం ఎస్ అన్నవరంలో రామ కోవెల వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ నియోజకవర్గం యువత కన్వీనర్ ఏలూరి బాలు, జిల్లా వైసిపి నాయకులు అనిసెట్టి సూర్యచక్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, జడ్ఆర్‌యుసి మెంబర్ బోడపాటి శ్రీను కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. పలువురు కౌన్సిలర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

అమలాపురంలో పోస్టల్ విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర-అమలాపురం: అమలాపురం పోస్టల్ డివిజన్ పరిధిలో విజిలెన్సు అవగాహనా వారోత్సవాలు ముగింపు సందర్భంగా అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ 'అభివృద్ధి చెందిన భారత దేశం కోసం-అవినీతి రహిత భారత దేశం" అనే నినాదంతో గత నెల అక్టోబర్ 31వ తేదీ నుంచి విజిలెన్సు (నిఘా) అవగాహన వారోత్సవాలు నిర్వహించామని, దీన్లో భాగంగా ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, గతనెల 31న డివిజనులోని ఉద్యోగులందరూ సత్య నిష్ఠా ప్రతిజ్ఞ చేయడం వంటి కార్యక్రమాలతో పాటు ఉద్యోగులలో అవగాహనా నిమిత్తం క్విజ్‌లు, సెమినార్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు. అమలాపురం, రాజోలు హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ఉద్యోగులచే బైక్ ర్యాలీలు నిర్వహించామన్నారు. ఉత్తరాలు బట్వాడా, డిజిటల్ సేవలపై ఉద్యోగుల అవగాహన పెంచుకుని బాధ్యతగా, నిజాయతీగా, అవినీతికి తావు లేకుండా కస్టమర్లకు సేవలు అందించాలని తద్వారా అవినీతి రహిత భారత దేశ లక్ష్య సాధనలో తమ వంతు కృషి చేయాలని ఆయన తపాలా ఉద్యోగులకు సూచించారు. తపాలా శాఖ అందిస్తున్న ఉత్తరాల బట్వాడాతో పాటు వివిధ సేవలైన ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్, ఆధార్ కార్డ్ సంబంధిత సేవలు, పాస్‌పోర్ట్ సేవలు, ఇన్సూరెన్స్ ఎవరు మొదలైన వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పాగా సురేశ్‌కు రాష్ట్రస్థాయి సేవా పురస్కారం

విశాలాంధ్ర-సామర్లకోట: పాగా సురేష్ కుమార్ రాష్ట్ర సాయి అవార్డును అందుకున్నారు. కాకినాడకు చెందిన మదర్ ఇండియా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ సేవలు చేస్తున్న వివిధ రంగాలలోని వారికి పురస్కారాలు అందజేశారు. సురేష్ అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా అందించిన సేవలను గుర్తించి ముఖ్యంగా కరోనా సమయంలో తన స్నేహితులు, ఎస్కె బాయ్స్ కలిసి అందించిన సేవలకు గుర్తింపు లభించి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఆవార్డు రావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. కాకినాడ జెఎన్టీయు సంస్థ చైర్మన్ ఫిల్లి తిరుపతిరావు, జెఎన్టీయు వైస్ ఛాన్సలర్ జీవీఆర్ ప్రసాదరావులు పురస్కారం అందజేశారని. పురస్కారం అందుకున్న సందర్భంగా పట్టణ పరిధిలోని ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న పాగా సురేష్‌ను పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు పాగా సురేష్ కుమార్‌ను అభినందనలతో ముంచెత్తారు.

ఏలేశ్వరం చిత్రకారుడికి అవార్డు

విశాలాంధ్ర-ఏలేశ్వరం: పట్టణానికి చెందిన తూమురౌతు చక్రపాణికి అనకాపల్లి జిల్లా చోడవరం చిత్ర కళా నిలయం వారి ఆధ్వర్యంలో జరిగిన 5వ జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శనలో భాగంగా చోడవరం చిత్ర కళా నిలయం అవార్డు ప్రకటించిన సందర్భంగా కలెక్టర్ రవి పట్టంశెట్టి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ జరిగింది. ఇంత వరకూ ఆయన 3 అవార్డులు అందుకున్నారు. చక్రపాణిని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-అనపర్తి : వాతావరణం మార్పుతో రైతులు ఆందోళన చెందుతున్నారని గ్రామాల్లో ఇంతకుముందు పంట నిల్వ చేసుకునే గాదులు ఉండేవని ఆ పరిస్థితి ఇప్పుడు లేదని దీంతో రైతులు వరి పంట కోతల కాలంలో వర్షం వస్తే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సావారం సచివాలయం-5 వద్ద జేసీ సీహెచ్ శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, పార్టీ అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కర్రి రామారెడ్డి (రామన్న తాత), వైసిపి నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ఎస్), బీసీ బట్ట రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

విశాలాంధ్ర-రాజోలు: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన అధ్వర్యంలో మలికిపురం మండలం గుడపల్లి గ్రామంలో జరిగిన సమ్మావేశంలో సీపీఐ నూతన గ్రామ శాఖ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పెదిరెడ్డి రామారావు సీపీఐ జెండాను ఆవిష్కరించారు. మేడిచర్ల సత్యనారాయణ, దేవసురేష్ బాబు, పుల్లెల ఆనంద్, ఇంజెటి బాబురావు, వై వెంకట్, దీపాటి మహేష్ పాల్గొన్నారు.

రూ.11 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-అనపర్తి: స్థానిక ధరణి కోటలో రూ.11 లక్షల వ్యయంతో నిర్మించే సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, రైతుల సౌకర్యార్థం రూ.6 లక్షల వ్యయంతో చేపట్టే గ్రావెల్ రోడ్డుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు, రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), బిసి బట్టరాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, కొవ్వూరి వెంకటరెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, వార్డ్ మెంబర్లు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ఎస్), మల్లిడి కృష్ణారెడ్డి, సత్తిబాబు (బియ్యం కొట్టు), సత్తి పోతారెడ్డి, తమలపాకుల ఆంజి, గోపాలం, రామారెడ్డి, మండ శ్రీను, కొవ్వూరి సత్తిరెడ్డి (స్వామి), సత్తి కృష్ణారెడ్డి, సామంతుల విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దేవరపల్లి : జాతీయ గ్రంథాలయ మహెూత్సవాల గోడపత్రికను గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు ఆదివారం తన క్యాంపు కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరు గ్రంథాలయం ద్వారా జ్ఞాన సముపార్జన పొందాలని సూచించారు. ఎంపీపీ కుప్పాల దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమనేని జనార్దన్, వైసీపీ సీనియర్ నాయకులు నరహరిశెట్టి రాజేంద్రబాబు, గెడా రాంబాబు, ఆచంట సురేష్, యర్నగూడెం గ్రామ సర్పంచ్ బొంతా భరత్ బాబు, చిటికెన శ్రీనివాస్ దేవరపల్లి, యర్నగూడెం, లైబ్రేరియన్లు ప్రసాద్ రెడ్డి, అనిత, యర్నగూడెం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపూడి రవీంద్ర పాల్గొన్నారు.

డయాగ్నస్టిక్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్ళపూడి: నూతనంగా ఏర్పాటు చేసిన యాపిల్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌కు వచ్చిన ప్రజలకు మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలని జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ అన్నారు. ఆమె ఆదివారం మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆపిల్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అత్యాధునిక యంత్రపరికాలతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని, అతి తక్కువ ధరలకు దూర భారం వెళ్ళక్కర్లేకుండా ఈల్యాబ్ లో అన్ని రకముల రక్త పరీక్షలు థైరాయిడ్ వంటి పరీక్షలకు గంటల వ్యవధిలోనే రిపోర్టులు ఇస్తామని ల్యాబ్ యజమాని నరేష్ వర్మ తెలిపారు. ఓఎన్‌జీసీ ఉద్యోగి ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎల్.ఎస్.రాజు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెక్నికల్ బోర్డు కార్యాలయ సిబ్బంది ఆర్. బాపిరాజు, రాజనగరం స్టేషన్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ ,తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు యాళ్ల బాబురావు తెలుగుదేశం నాయకులు ఆత్కూర్ రాంబాబు పాల్గొన్నారు.